క్లుప్తంగా

చదువుపై ప్రత్యేక శ్రద్ధచూపాలి


విద్యార్థులతో భోజనం చేస్తున్న తహసీల్దార్

రుద్రంగి: విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తహసీల్దార్ శ్రీలత ఆదేశించారు. శుక్రవారం ఆమె రెవెన్యూ సిబ్బందితో కలిసి కేజీబీవీని తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. ఆర్ఐ నవీన్, కేజీబీవీ ఎస్‌వో వనిత, సిబ్బంది, విద్యార్థులున్నారు.

11న గురుకుల ప్రవేశపరీక్ష

వేములవాడఅర్బన్: పట్టణంలోని బోయినపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదో తరగతిలో ప్రవేశం కోసం గురుకుల ప్రవేశపరీక్షను ఈనెల 11న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సూర్య ప్రకాశ్‌రావు తెలిపారు. విద్యార్థులు హాల్‌టికెట్‌తో పాటు ఏదేని గుర్తింపుకార్డు వెంట తీసుకొని పరీక్షకు హాజరుకావాలన్నారు.

సద్గుణాచారికి సన్మానం


సన్మానిస్తున్న విశ్వబ్రాహ్మణులు

ముస్తాబాద్: జ్యోతిష్య పండితుడు కళాప్రపూర్ణ అవార్డు గ్రహీత సదుణాచారిని మండల స్వర్ణకారుల సంఘం, విశ్వబ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. విశ్వబ్రాహ్మణుడిగా, సాహిత్య రచనల్లో ఎన్నో ఆవిష్కరణలు చేసిన గూడెంకు చెందిన సద్గుణాచారిని సన్మానించినట్లు స్వర్ణకారుల సంఘం బాధ్యుడు చింతోజు బాలయ్య అన్నారు. సద్గుణచారి విజయవాడలో మహానంది, వరంగల్‌లో యువ చైతన్య అకాడమీ అవార్డులు అందుకున్నట్లు తెలిపారు. విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షుడు సద్గుణాచారి, పట్టణ స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు చింతోజు కిషన్, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, బ్రహ్మచారి, సంతోష్, రాంప్రసాద్, జగన్నాథం పాల్గొన్నారు.

వసతి గృహం తనిఖీ

చందుర్తి: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా ప్రత్యేకాధికారి డి.శివప్రసాద్ శుక్రవారం తనిఖీ చేశారు. వసతిగృహంలోని రికార్డులను, విద్యార్థుల సంఖ్యను, హాజరుపట్టికలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని వార్డెన్ రవీంద్రస్వామికి సూచించారు.

అప్రమత్తంగా ఉండాలి

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో చి న్న పిల్లల కిడ్నాపర్లు సంచరిస్తున్నారని ఎస్సై రమాకాంత్ అన్నారు. మండల పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఆయన మాట్లాడారు. కొన్ని రోజులుగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో వరుస దొంగతనాలు జరుగుతున్నాయని, గ్రామాల్లో చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కని పిస్తే పో లీసులకు సమాచారం అందించాలన్నారు.

వీర్నపల్లి: అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎస్సై రమేశ్ అన్నారు. మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో రాత్రిపూట దొంగతనాలు, చిన్న పిల్లలు కిడ్నాప్‌కు గురవుతున్నారని, సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టడంతో గ్రామీణ ప్రజలు భయాందోళనకు చెందుతున్నారన్నారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే డయల్ 100కు ఫోన్‌చేయాలన్నారు.

వాహనాల తనిఖీ

మండలంలోని కంచర్ల శివారు ప్రాంతంలో ఏఎస్సై రాజిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. సిబ్బంది పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

బోయినపల్లి(చొప్పదండి): మండలంలోని మల్కాపూర్‌కు చెందిన వివాహిత ప్రవల్లిక అదృశ్యమైనట్లు ఆమె భర్త ప్రశాంత్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎల్.శ్రీకాంత్ శుక్రవారం తెలిపారు. ఇంట్లో నుంచి వెళ్లిన ప్రవల్లిక కనిపించకపోవడంతో భర్త ప్రశాంత్ ఫిర్యాదు చేసినట్లు వివరించారు.

ఆర్థికసాయం అందజేత

ముస్తాబాద్: అగ్ని ప్రమాదంలో ఫోటో స్టూడియో దగ్ధంకాగా సహచర ఫొటోగ్రాఫర్లు అండగా నిలిచారు. తెర్లుమద్దికి చెందిన కొమ్మెట శ్రీకాంత్ ఫొటోస్టూడియో వారం క్రితం షాట్‌సర్క్యూట్‌తో కాలిపోయింది. రూ.8లక్షల ఆస్తి నష్టం జరగడంతో మండల ఫొటోగ్రాఫర్ల సంఘం రూ.30వేల నగదును శ్రీకాంత్‌కు శుక్రవారం అందజేసింది. సంఘం అధ్యక్షుడు దుబ్బాక రాజు, బండారి శ్రీకాంత్, జీవన్, నార్ల సతీశ్, రమేశ్, సత్యనారాయణ, నరేశ్, వెంకట్, రంజాన్ నరేశ్, వెంకటేశ్, నందు, ప్రశాంత్, రంజాన్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.


ముస్తాబాద్: చీకోడులో జాతరకు తరలివచ్చిన భక్తులు


ఎల్లారెడ్డిపేట: అక్కపల్లిలో స్వామివారిని దర్శించుకున్న నాయకులు


వేములవాడఅర్బన్: కొడుముంజలో కల్యాణం జరిపిస్తున్న వేదపండితులు

ఘనంగా మాఘ అమావాస్య జాతర

- జిల్లాలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తజనం
- మొక్కులు చెల్లించుకున్న పలువురు నాయకులు

కోనరావుపేట: మండలంలోని మామిడిపల్లి, నాగారం, ధర్మారం గ్రామాల్లో మాఘ అమామాస్య జాతర ఉత్సవాలు వైభవంగా జరిగాయి. మామిడిపల్లిలోని సీతారామచంద్రస్వామి, నాగారంలోని కోదండ రామస్వామి, ధర్మారంలోని వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో ఉత్సవాలు నిర్వహించారు. మామిడిపల్లి ఆలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు చేశారు. తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పించారు. నాగారంలో భక్తులకు అన్నదానం చేశారు.

స్వామివార్లను దర్శించుకున్న ప్రముఖులు

ఆయాగ్రామాల్లో జరిగిన జాతర ఉత్సవాల్లో జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, ఎంపీపీ చంద్రయ్య, మాజీ ఎంపీ వినోద్‌కుమార్, డీపీఆర్వో మామిండ్ల దశరథం, బీఆర్‌ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మీనర్సింహారావు, ఏనుగు మనోహర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్లు సంకినేని రాంమోహన్‌రావు, బండ నర్సయ్య, నాయకులు పన్నాల లక్ష్మారెడ్డి, రవీందర్‌గౌడ్, సాగర్, మాజీ సర్పంచులు మాజీ జెడ్పీటీసీ శ్రీకుమార్ స్వామివారిని దర్శించుకున్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని అక్కపల్లి బుగ్గరాజేశ్వర స్వామి, నారాయణపూర్ శివారు మానేరువాగులోని ఆంజనేయస్వామి, రాచర్లగొల్లపల్లి గాలంగుట్ట, ఎల్లారెడ్డిపేటలోని శ్రీలక్ష్మీ కేశవ పెరుమాండ్ల ఆంజనేయస్వామి ఆలయాల్లో మాఘ అమవాస్య జాతర వైభవంగా జరిగింది. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి మొక్కులు చెల్లించుకున్నారు. అక్కపల్లిలో సిరిసిల్ల డీఎస్పీ ఉదయ్‌రెడ్డి, సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్సై రమాకాంత్ స్వామివారిని దర్శించుకున్నారు. అక్కపల్లి, ఎల్లారెడ్డిపేట ఆలయాల వద్ద మహాజాతర నిర్వహించారు. భక్తులకు అన్నదానం, తాగునీటి వసతి కల్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎంపీపీ పిల్లి రేణుక, జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు పాల్గొన్నారు.


కోనరావుపేట: మామిడిపల్లిలో జాతరకు తరలివచ్చిన భక్తులు

గంభీరావుపేట(సిరిసిల్ల): భీముని మల్లారెడ్డిపేటలో శ్రీ వీరాంజనేయస్వామి క్షేత్రంలో భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజలు చే శారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు రావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య స్వామివారిని దర్శించుకున్నారు.

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం కొడుముంజలో శ్రీ రామప్ప రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీ పార్వతి పరమేశ్వరుల కల్యాణం వైభవంగా జరిగింది. భక్తులకు అన్నదానం చేశారు. స్వామివారిని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి, వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి, గ్రామస్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

ముస్తాబాద్: ముస్తాబాద్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి గుట్ట వద్ద ప్రత్యేక పూజలు చేశారు. రైతులు ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో ర్యాలీతీశారు. 2వేల మంది భక్తులకు ఆరుట్ల రాజిరెడ్డి అన్నప్రసాద వితరణ చేశారు. చీకోడులోని లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కొండచుట్టూ ఎడ్ల బండ్ల గిరి ప్రదక్షిణ ఆకట్టుకుంది. రామలక్ష్మణపల్లె, కొండాపూర్ మానేరు వాగులో జాతర నిర్వహించారు. గంగాభవాని కల్యాణం ఘనంగా నిర్వహించారు. పోతుగల్ శ్రీశివకేశవుల ఆలయం, మొర్రాయిపల్లెలో జాతర నిర్వహించారు. ఎస్సై శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు చేపట్టారు. ఎంపీపీ శరత్‌రావు, జెడ్పీటీసీ నర్సయ్య, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ మండ ల అధ్యక్షులు యెల్ల బాల్‌రెడ్డి, సురేందర్‌రావు, చక్రధర్‌రెడ్డి, గౌతంరావు, నర్సింహారెడ్డి, కొండల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి: జోగాపూర్‌లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. జోగాపూర్‌తో పాటు మర్రిగడ్డ, మల్యాల, కిష్టంపేట, రామరావుపల్లె, చందుర్తి , కట్టలింగంపేట గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. జెడ్పీటీసీ సభ్యుడు నాగం కుమార్, ఎంపీటీసీ సభ్యులు మ్యాకల గణేశ్ తదితరులు పాల్గొన్నారు.


కోనరావుపేట: నాగారం ఆలయం వద్ద భక్తుల సందడి


గంభీరావుపేట : భీముని మల్లారెడ్డిపేట ఆంజనేయస్వామి గుట్టపై భక్తులు


ఎల్లారెడ్డిపేట: కల్యాణంలో పాల్గొన్న భక్తులు


చందుర్తి: జోగాపూర్‌లోని సీతారామచంద్ర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు

పీవీకి భారతరత్నపై హర్షం


మాట్లాడుతున్న దొమ్మాటి నర్సయ్య

ఎల్లారెడ్డిపేట: మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న రావడంపై బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య హర్షం వ్యక్తం చేశారు. ఎల్లారెడ్డిపేటలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి భారత ప్రధానిగా ఆర్థిక సంస్కరణలు తెచ్చిన ఘనత పీవీకే దక్కిందన్నారు.

బహుభాషా కోవిదుడు పీవీ


మాట్లాడుతున్న కృష్ణమూర్తి

ఎల్లారెడ్డిపేట: బహుభాషా కోవిదుడు, మాజీ ప్రధాని పవీ నరసింహారావుకు అత్యున్నత భారతరత్న పురస్కారం ఇవ్వడం తెలుగుజాతికి గర్వించదగ్గ విషయమని తెలంగాణ బ్రాహ్మణ సమాఖ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, తిమ్మాపూర్ పీఏసీఎస్ వైస్‌చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తిశర్మ పేర్కొన్నారు. మండలంలోని గొల్లపల్లిలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. మంథని నుంచి రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా పదవులు చేపట్టి ఎన్నో సంస్కరణలు చేపట్టారని కొనియాడారు.

బీజేపీ నాయకుల సంబరాలు

కోనరావుపేట: మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించడంపై బీజేపీ నాయకులు హర్షం వ్యక్తంచేశారు. మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పటాకులు కాల్చి సంబరాలు జరిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రామచంద్రం, మోతుకు మోహన్, అబ్బసాని రాములు, జింక వెంకటి, చల్ల వెంకట్‌రెడ్డి, కస్తూరి సంజీవ్, పాక మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

12న శివభక్త మార్కండేయ జయంతి

సిరిసిల్లకల్చరల్: పద్మశాలీయుల కులదైవం శివభక్త మార్కండేయ స్వామి జయంతి వేడుకలను ఈనెల 12న ఘనంగా నిర్వహించనున్నట్లు పద్మశాలీ సంఘం పట్టణాధ్యక్షుడు గోలి వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. మార్కండేయ వీధిలోని స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు హోమాలు జరిపించనున్నట్లు పేర్కొన్నారు. సాయంత్రం స్వామివారి శోభాయాత్రను నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర బీసీశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎంపీ బండి సంజయ్, ఎమ్మెల్యే కేటీఆర్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ తదితురులను వేడుకలకు ఆహ్వానించినట్లు వెల్లడించారు. పద్మశాలీ కుల బాంధవులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రాజన్న ఆలయంలో దొంగతనం

- భక్తురాలి నుంచి రూ.5 వేలు చోరీ
- దొంగను పట్టుకొని పోలీసులకు అప్పగింత

వేములవాడ: రాజన్నను దర్శించుకునేందుకు వచ్చిన ఓ భక్తురాలి వద్ద రూ.5వేల నగదు, మెడలోని పుస్తెలతాడును దొంగిలించే క్రమంలో అప్రమత్తమైన కుటుంబ సభ్యులు, ఎస్పీఎఫ్ పోలీసులు చాకచక్యంగా పట్టుకుని పోలీసులకు అప్పగించిన ఘటన శుక్రవారం ఆలయ పరిసరాల్లో జరిగింది. ఎస్పీఎఫ్ పోలీసులు తెలిపిన వివరాలు. భూపాలపల్లి జిల్లా నుంచి రాజన్నను దర్శనం చేసుకునేందుకు వచ్చిన సంతోష్ కుటుంబ సభ్యులు స్వామి వారికి మొక్కులు చెల్లించుకునేందుకు క్యూలైన్లో నిల్చున్నారు. ఇదే అదునుగా భావించిన కరీంనగర్‌లోని శాంతినగర్‌కు చెందిన షాకీర్ అనే వ్యక్తి సంతోష్ భార్య పర్సులోని రూ.5వేలు దోచుకోవడమే కాకుండా ఆమె మెడలోని పుస్తెలతాడు లాక్కునేందుకు ప్రయత్నించాడు. ఇది గమనించిన ఎస్పీఎఫ్ పోలీసులు షాకీర్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని, స్థానిక పోలీసులకు అప్పగించినట్లు ఎస్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ కుమారస్వామి తెలిపారు.


దొంగను చూపుతున్న పోలీసులు

తడగొండ అంగన్‌వాడీ టీచర్, ఆయాల తొలగింపు

- ఉత్తర్వులు జారీ చేసిన ఐసీడీఎస్ అధికారులు
- రెండో కేంద్రం ఇన్‌చార్జికి అదనపు బాధ్యతలు

బోయినపల్లి(చొప్పదండి): మండలంలోని తడగొండ-1 అంగన్‌వాడీ కేంద్రం టీచర్ లక్ష్మి, ఆయా లక్ష్మిని ఉద్యోగం నుంచి తొలగిస్తూ సమగ్ర శిశు అభివృద్ధి సేవా అధికారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశా రు. ఈమేరకు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నిర్మల టీచర్, ఆయాలకు ఉత్తర్వులు అందించారు. కేంద్రంలో సైతం అతికించారు. గతంలో టీచర్, ఆయాల మధ్య అనేక సార్లు గొడవలు జరగడం, సెంటర్ మూసివేయడం తదితర విషయాలపై అధికారులు విచారణ చేపట్టారు. ఎన్నోసార్లు మెమోలు ఇచ్చినా వారిలో మార్పు రాలేదన్నారు. ఈ క్రమంలో ఇరువురిని ఉద్యోగం నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయని వివరించారు. కేంద్రం ఇన్‌చార్జి బాధ్యతను తడగొండ-2 అంగన్‌వాడీ కేంద్రం టీచర్ రాజమణికి ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు. కేంద్రం యొక్క ఆహార సరుకుల నిల్వలు, మొబైల్ ఫోన్, రిజిష్టర్లు, ఇతర వస్తువులు సెక్టార్ సూపర్‌వైజర్‌కు అప్పగించాలని ఉత్తర్వుల్లో ఆదేశించారు.

సరెండర్ బిల్స్ మంజూరు చేయాలి


డీటీవో నీరజకు విన్నవిస్తున్న ఉపాధ్యాయులు

సిరిసిల్లటౌన్: జిల్లా ట్రెజరీ అధికారి నీరజను శుక్రవారం పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు హరికృష్ణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు కలిశారు. చాలా కాలంగా ఉపాధ్యాయుల సరెండర్ బిల్స్ మంజూరు కావడం లేదని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఆ బిల్స్‌ను వెంటనే అందించాలని విన్నవించారు. సెక్రటరీ రమేశ్, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ కనెక్షన్ల వివరాలు నమోదు



బోయినపల్లి: మండలకేంద్రంలోని గ్రామపంచాయతీలో శుక్రవారం గ్యాస్ కనెక్షన్ల వివరాలను సిబ్బంది సేకరించారు. ప్రజాపాలన దరఖాస్తుల్లో పలువురు గ్యాస్ కనెక్షన్ల నంబర్లు వేయలేదు. గ్యాస్ సరఫరా చేసే కంపెనీల పేర్లు రాయకపోవడంతో పలువురి నుంచి వివరాలు సేకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నల్లా రాజేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజ సులోచన, కారోబార్ నాగరాజు, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

సిరిసిల్లటౌన్: సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాదర్బార్ నిర్వహించే సీనియర్ ఐఏఎస్ అధికారి దివ్యను శుక్రవారం అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ప్రతినిధులు కలిశారు. అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎదురుగట్ల మమత మాట్లాడుతూ..అంగన్‌వాడీల సమస్యలను ప్రజాదర్బార్‌లో విన్నవించినట్లు తెలిపారు. హైదరాబాద్‌కు వెళ్లిన వారిలో ఉపాధ్యక్షురాలు ఓరుగంటి శ్యామల, కోశాధికారి కొండికొప్పుల పద్మ, సహాయ కార్యదర్శి చొప్పరి అంజలి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పద్మ తదితరులున్నారు.


వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీలు

పొలాస విద్యార్థుల క్షేత్ర పర్యటన

బోయినపల్లి(చొప్పదండి): మండలంలోని వెంకట్రావుపల్లిలో జగిత్యాల జిల్లా పొలాస వ్యవసాయ కళాశాల విద్యార్థులు శుక్రవారం క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు. స్థానిక హైస్కూల్‌లో గ్రామీణ భాగస్వామ్య విశ్లేషాత్మక తులనం, సామాజిక వనరులు, ప్రిఫరెన్స్ ర్యాంకింగ్, సమస్యల చెట్టు, కాలక్రమం తదితర అంశాలపై ముగ్గులతో చిత్రాలు వేసి ప్రజలకు అవగాహన కల్పించారు. వ్యవసాయ శాస్త్రవేత్త రాజేంద్రప్రసాద్, పొలాస విద్యార్థినులు సృజ నిత, వినీతరెడ్డి, అనూష, శ్వేత, ప్రత్యేకాధికారి రా ధిక, మాజీసర్పంచ్ నందయ్య, ఏఈవో పాల్గొన్నారు.


వెంకట్రావుపల్లిలో పొలాస కళాశాల విద్యార్థినులు

విద్యుత్ మోటార్ల దొంగలను పట్టుకోవాలి

వేములవాడరూరల్: వ్యవసాయ పొలాల వద్ద ఉన్న మోటార్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని బాలరాజుపల్లి, నూకలమర్రి, వెంకటాంపల్లి గ్రామాల్లో రైతుల మోటార్లు చోరీకి గురైనట్లు రైతులు ఆందోళన చెందుతున్నారు. పది రోజులుగా వరుసగా మోటార్లు చోరీకి గురికాగా రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టిసారించి దొంగలను పట్టుకోవాలని రైతులు కోరుతున్నారు. బండ శ్రీనివాస్, ఆవునూరి పోచయ్య, తిరుపతికి చెందిన మోటార్లు చోరీకి గురైనట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు.

పోస్టల్ పథకాలు వినియోగించుకోవాలి

బోయినపల్లి(చొప్పదండి): ప్రజలు పోస్టల్ పథకాలను వినియోగిం చుకోవాలని బోయినపల్లి ఎస్పీఎం స్వామి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సబ్ పోస్ట్ కార్యాలయంలో శుక్రవారం పోస్టల్ పథకాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీఎం స్వామి, మేలోరిసియర్ మల్లేశం మాట్లాడుతూ పీఓఎస్‌బీ పథకాలైన ఎస్‌బీ, ఆర్డీ, ఎస్ఎస్ఏ, పీఆర్ఎఫ్, ఎసీఎస్ఎస్, టీడీ పథకాలను ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో బీపీఎంలు, ఏబీపీఎంలు పాల్గొన్నారు.


పోస్టల్ మేళాలో ఉద్యోగులు

బియ్యం వితరణ

కోనరావుపేట: మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన కాసర్ల శ్రీనివాస్ ఇటీవల మృతిచెందగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాలతో కాంగ్రెస్ నాయకులు 50 కిలోల బియ్యం అందించారు. ఇక్కడ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, నాయకులు జొర్రిగ వెంకటేశం, మంచం నరేశ్, మానుక మహేశ్, కుమ్మరి తిరుపతి, నాలుక వేణు, ప్రశాంత్, భాస్కర్, లింగయ్య, మల్లయ్య తదితరులున్నారు.

సంక్షిప్త వార్తలు

• యువత క్రీడల్లో రాణించాలి

తంగళ్లపల్లి: మండలంలోని కస్బేకట్కూర్ గ్రామ యువతకు శుక్రవారం జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పూర్మాని రాంలింగారెడ్డి క్రికెట్ బ్యాట్లు పంపిణీ చేశారు. యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. కాంగ్రెస్ నాయకులు మునిగెల రాజు, రాజశేఖర్, నర్సింగం గౌడ్, గడ్డం మధుకర్ (ఛోటు), తదితరులు పాల్గొన్నారు.

• పీవీకి భారతరత్న ప్రకటించడంపై హర్షం

ముస్తాబాద్: మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడంపై బీజేపీ మండల అధ్యక్షుడు మేరుగు అంజాగౌడ్ హర్షం వ్యక్తంచేశారు. ఆయనకు కేంద్రప్రభుత్వం భారతరత్న ప్రకటించడం దేశ ప్రజలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామన్నారు.

• పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

ముస్తాబాద్: ముస్తాబాద్ మేజర్ పంచాయతీలో పారిశుద్యంపై శుక్రవారం స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి సీహెచ్ శ్రీనివాస్ తెలిపారు. పంచాయతీ సిబ్బంది వారికి కేటాయించిన వార్డుల్లో వీధులు శుభ్రంచేశారన్నారు. పట్టణ ప్రజలు పరిసరాల శుభ్రతకు సహకరించాలన్నారు.

• దేశవ్యాప్త బంద్‌కు సహకరించాలి

వేములవాడ: ఈనెల 16న దేశ వ్యాప్తబంద్‌కు సహకరించాలని సీపీఐ నాయకుడు కడారి రాములు కోరారు. ఈ మేరకు జాయింట్ ప్లాట్‌ఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ కార్మికులు మున్సిపల్ మేనేజర్ సంపత్‌రెడ్డికి శుక్రవారం నోటీసులు అందజేశారు.

• కన్యకా పరమేశ్వరికి పూజలు

ముస్తాబాద్: మండలకేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఐదురోజుల ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పూజలు చేశారు. శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి పెనుకొండ పీఠం అమ్మవారికి చందా విజయ్‌కుమార్ గృహంలో పూజలు చేస్తుండగా అమ్మవారికి అభిషేకం, ఒడి బియ్యం సమర్పించారు.

• బ్రిడ్జి పనులు పరిశీలన

వీర్నపల్లి: అడవిపదిరకు వెళ్లేదారిలో వాగుపై జరుగుతున్న బ్రిడ్జి పనులను పంచాయతీరాజ్ ఈఈ సూర్యప్రకాశ్ పరిశీలించారు. గత ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణానికి రూ.2కోట్ల 20లక్షలు మంజూరు చేయగా పనులను త్వరలోనే పూర్తిచేస్తామన్నారు. మాజీ సర్పంచ్ లక్ష్మీరాజం, పంచాయతీ రాజ్ డీఈ శ్రీనివాస్, ఏఈ వెంకన్న, బంజారా జిల్లా అధ్యక్షుడు సురేశ్ నాయక్, భాస్కర్, రైతులు పాల్గొన్నారు.

• బీడీ కార్మికులకు అండగా కేంద్ర ప్రభుత్వం

ముస్తాబాద్: బీడీ కార్మికులకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మేరుగు అంజాగౌడ్ అన్నారు. మద్దికుంటలో గావ్ చలో, బస్తీ చలో కార్యక్రమం నిర్వహించారు. కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను ఇంటింటా వివరించామని పేర్కొన్నారు. కరీంనగర్ ఎంపీగా బండిసంజయ్‌ను గెలిపించాలని కోరారు. మాజీ సర్పంచ్ బాలమల్లు, తదితరులు పాల్గొన్నారు.

• నియామకం

తంగళ్లపల్లి: మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ యూత్ నాయకుడు చెన్నమనేని ప్రశాంత్ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఫిషర్ మెన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకమయ్యారు. నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే. మహేందర్ రెడ్డి నియామకపత్రం అందజేశారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి, వైద్య శివప్రసాద్, పూర్మాని రాంలింగారెడ్డి, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజు, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు చుక్క రాజశేఖర్, నాయకులు గడ్డం మధుకర్(ఛోటు), భరత్, శ్రీకాంత్ గౌడ్, నర్సింగం గౌడ్, మల్లేశం, బాలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

బోయినపల్లి: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను శుక్రవారం తహసీల్దార్ పుష్పలత తనిఖీ చేశారు. పాఠశాలలోని రికార్డులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతం పరిశీలించారు. అ నంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఇక్కడ ఆర్ఐ బాల య్య, తదితరులున్నారు.